# 17. రుచుల గేయం



చిమడకే చిమడకే ఓ చింతకాయ
నీవెంత చిమడినా నీ పులుపు పోదు



కరగకే కరగకే ఓ ఉప్పు గల్లు
నీవెంత కరిగినా నీ ఉప్పు పోదు



వేగకే వేగకే ఓ కాకరకాయ
నీవెంత వేగినా నీ చేదు పోదు



ఉడకకే ఉడకకే ఓ మిరపకాయ
నీ వెంత ఉడికినా నీ ఘాటు పోదు.



నమలనే నమలనే ఓ వక్క పలుకా
నే నెంత నమిలినా నీ వగరు పోదు



మరగనీ మరగనీ నే బెల్లం ముక్కను
నే నెంత మరిగినా నా తీపి నాదే.

**జతపరచండి :**









వగరు

చేదు

తీపి

ఉప్పన

కారం

పులుపు

- ఉగాది పచ్చడి ఎలా చేస్తారు? అందులో ఏమేమి రుచులు ఉంటాయి? అలా ఎందుకు చేస్తారు? మీ పెద్దలను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోండి.

**నామవాచకము, సర్వనామము:**

గౌరి, ముంబాయి, పుస్తకం
అతడు, ఆమె, అవి, మనము

**ఉపా :** నల్లబల్లపై మొదటి వరుసలోని పదాలను చదవండి. అవి దేన్ని తెలియచేస్తున్నాయో చెప్పండి.

**విద్యా :** గౌరి, ముంబాయి, పుస్తకం ఇవి పేర్లను తెలియ చేస్తున్నవి.

**ఉపా :** పేర్లను తెలియచేయు పదాలను 'నామవాచకములు' అందురు. ఇప్పుడు రెండవ వరుసలోని పదాలను చదవండి, గమనించండి

**విద్య :** అతడు, ఆమె, అవి, మనము.

**ఉపా :** ఇవి నామవాచకమునకు బదులుగా వాడబడ్డాయి. ఇట్టి వాటిని అనగా నామవాచకములకు బదులుగా వాడబడే పదాలను 'సర్వనామములు' అంటారు.

- **కింది వాక్యాలలో నామవాచకాలు, సర్వనామాలు గుర్తించండి.**
  1. మేమంతా చంద్రపూరు వెళ్ళాము.
  2. లక్ష్మి తమ్ముని పేరు భరత్.
  3. నేను ఏనుగును చూచాను.
  4. నిన్న బీరువా కొన్నాము.
  5. గాంధీ తాత మన జాతి పిత.

